ఊరగాయాలే

ఆంధ్ర భోజనం అంటే గోంగూర తప్పనిసరి. అలాగే ఆవకాయలో నెయ్యి వేసుకుని భోజనం చేస్తే ఎంతో తృప్తి. అలాంటి ఊరగాయలు నేడు ఇంట్లో పెట్టే వారే కరువు. ఫలితం మార్కెట్లో దొరికే వాటితోనే సరిపెట్టుకోవాల్సిన స్థితి. అయితే వాటిని తింటే ఆరోగ్యం హరీ.. కుళ్లిన ముడి సరుకులు.. తనిఖీల లేమి.. నిమ్మకు నీరెత్తిన చందంగా ఆహార తనిఖీ విభాగం అధికారులు.. వెరసి ఆంధ్రా భోజనం అంటేనే అనారోగ్యం కొని తెచ్చుకున్నట్లువుతోంది. నాసిరకం ఊరగాయల తయారీపై నిఘా కథనం.

- కుళ్లిన కాయలతోనే ముడి సరుకుల తయారీ
- పురుగులు, బూజు పట్టిన వాటికే మెరుగులు
- పట్టించుకోని ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు



చెట్ల కింద పడి ఉన్న ముడిసరుకు ఊర వేసిన డ్రమ్ములు



పురుగులు పట్టి కుళ్లి కంపు కొడుతున్న నిమ్మ ముక్కలు



డ్రమ్ములో బూజు పట్టిన గోంగూర

చిల్లకూరు: ఊరగాయలు తయారీ పరిశ్రమలకు సరఫరా చేసే ముడి సరకును నేరుగా చూస్తే జీవితంలో ఊరగాయల జోలికి వెళ్లాంటే భయమేస్తుంది. ఊరగాయల తయారీలో కలిపే యాసిడ్లు, కారం పొడి, వెల్లులి, అల్లం, గోంగూర, నిమ్మ, ఉసిరి, మామిడి కాయలు ముక్కలుగా చేసి సరఫరా చేసే వారి వద్ద ఉండే వాటిని చూస్తే వాంతి వచ్చే పరిస్థితి. చిల్లకూరు, గూడూరు ప్రాంతాల్లో ఊరగాయల పరిశ్రమలకు ముడి సరుకును సరఫరా చేసే వారు సుమారు 8 మంది వరకు ఉన్నారు. వీరు నిమ్మకాయలు కుళ్లిపోయి, మార్కెట్‌లో బయట పారబోజే వాటిని తీసుకుని వచ్చి ముక్కలు చేసి డ్రమ్ముల్లో ఊర వేస్తున్నారు. అలాగే మామిడి కాయలు గాలీవాన వచ్చిన సమయంలో రాలిపోయి, కుళ్లిపోతున్న వాటిని తీసుకుని వచ్చి ముక్కలు చేసి డమ్ముల్లో ఊరేస్తున్నారు. మార్కెట్ లేని సమయంలో ఇవి నెలల తరబడి నిలిచి పోయినప్పుడు బూజు పట్టి, కుళ్లిన కుంపుకొడుతున్నా, పురుగులు పట్టినా యాజమాన్యం వాటినే, ఆర్డర్లు వచ్చినప్పుడు పరిశ్రమలకు పంపించే ఏర్పాట్లు చేస్తున్నారు. ఊరగాయల పరిశ్రమల వారు ఆ ముడి సరుకులనే వినియోగించి పచ్చళ్ల తయారు చేసి, స్టిక్కర్లు అంటించి, విక్రయించేస్తున్నారు. వీటిని తిన్న వారి ఆరోగ్యం దెబ్బతింటోంది. ఇంతజరుగుతున్నా ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు తూతూ మంత్రంగా తనిఖీలు చేసి, చేతులు దులుపుకుని ప్రజల ఆరోగ్యం దెబ్బతినేలా చూస్తున్నారన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఈ విషయమై తిరుపతి జిల్లా ఫుడ్ ఇన్‌స్పెక్టర్ నర్మదను వివరణ కోరగా చిల్లకూరు, గూడూరు ప్రాంతాల్లోని ఊరగాయల తయారీలో వాడే ముడి సరుకులు సరఫరా చేసే వారి గోదాములను త్వరలోనే పరిశీలిస్తాం. సరుకు శ్యాంపిళ్లు తీసి ల్యాబ్‌కు పంపి, ఆ తరువాత చర్యలు చేపడతాం.

తనిఖీలు చేసిన దాఖలాలు లేవు



ఊరగాయల పరిశ్రమలకు ముడి సరుకులను సరఫరా చేసే వారు జాతీయ రహదారితో పాటుగా నాంచారమ్మపేట, రైటార్ సత్రం, బూదనం, గూడూరు ప్రాంతంలో రెండు చోట్ల ఉన్నారు. వారి వద్ద ఉన్న ముడి సరుకులు బూజు పట్టి, కుళ్లి కంపు కొడుతున్నా, అధికారులు ఎప్పుడూ తనిఖీలు చేసినట్లు తెలియదు. ప్రతి నెలా తనిఖీలు చేస్తే కుళ్లిన సరుకులు పంపకుండా మంచి సరుకు పంపితే ప్రజల ఆరోగ్యం దెబ్బతినకుండా ఉంటుంది.

- కుడుముల గోపాల్, తిమ్మనగారిపాలెం, చిల్లకూరు మండలం

తయారీదారులకు గుర్తింపు ఉందా?



ఊరగాయల పరిశ్రమలకు ముడి సరుకును సరఫరా చేసే వారికి అసలు గుర్తింపు ఉందా, ఎవరు పడితే వారు కుళ్లిన కాయలను తీసుకుని వచ్చి డ్రమ్ముల్లో మగ్గపెట్టి ఊరగాయల పరిశ్రమలకు సరఫరా చేస్తున్నారు. ముడి సరుకు ఎన్ని రోజులు పాటు ఉండవచ్చన్న విషయం కూడా ఎవరికీ తెలియదు. దీంతో ముడి సరుకు తయారీ దారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. పరిశీలిస్తాం

- కే ఆర్ దాసరి, ఏపీ ప్రజా సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు

క్లుప్తంగా

నేడు అన్నమాచార్య జాతీయ సాహితీ సదస్సు



మాట్లాడుతున్న కళాశాల కమిటీ సభ్యులు డాక్టర్ జనార్దన్‌రెడ్డి

గూడూరురూరల్: పట్టణంలోని డీఆర్‌డబ్ల్యూ కళాశాలలో తాళ్లపాక అన్నమాచార్య సాహితీ సదస్సు నిర్వహించనున్నట్లు కళాశాల కమిటీ సభ్యులు డాక్టర్ సి.జనార్దన్‌రెడ్డి తెలిపారు. సోమవారం కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్ట్, దువ్వూరు రమణమ్మ మహిళా కళాశాల(డీఆర్‌డబ్ల్యూ) సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ సదస్సులో సాహితీవేత్తలు, వక్తలు పాల్గొంటారని తెలిపారు. అనంతరం అన్నమాచార్య సంగీత కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ సమావేశంలో సభ్యులు వై.వి ద్యాసాగర్, శ్రీనివాసులు, పాల్గొన్నారు.

ఢిల్లీకి పంపే ఏర్పాట్లు చేస్తున్నాం



మట్టిని కలశంలో నింపుతున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

చిల్లకూరు: నా భూమి- నా దేశం కార్యక్రమంలో భాగంగా సేకరించిన మట్టిని దేశ రాజధాని ఢిల్లీకి పంపే ఏర్పాట్లు చేస్తున్నామని ఎంపీడీఓ నిర్మలాదేవి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నా భూమి- నా దేశం కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామ పంచాయతీల్లో పది రోజులు పాటు నిర్వహించిన నా భూమి- నా దేశం కార్యక్రమం ద్వారా సేకరించిన మట్టికి, పూజలు చేసి, కలశంలో నింపి నియోజకవర్గ కేంద్రానికి పంపుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వెంకటరమణమ్మ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఏ పరంధామ రెడ్డి, ఏపీఓ గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

సీఐ బాధ్యతల స్వీకరణ

రాపూరు: సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా సుబ్రమణ్యం సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన గుంటూరులో వీఆర్‌లో ఉండి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న కోటేశ్వరరావు గుంటూరు వీఆర్‌కు వెళ్లారు. బాధ్యతల అనంతరం పెంచలకోనలోని శ్రీపెనుశిలలక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్నారు.

గడప గడపకు మన ప్రభుత్వం నేడు

వెంకటగిరిరూరల్: మండలంలోని యాతలూరు సచివాలయం పరిధిలోని పంజాంలో వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ విజయలక్ష్మి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాప్రతినిధులు, మండలస్థాయి అధికారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.


మండల అభివృద్ధికి కృషి



పనులు పరిశీలిస్తున్న మాదాసు గంగాధరం

కలువాయి: మండల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్సీ మాదాసు గంగాధరం అన్నారు. కుల్లూరులో రూ.80 లక్షలతో నిర్మిస్తున్న గ్రామదేవత పోలేరమ్మ ఆలయం పనులను సోమవారం ఆయన పరిశీలించారు. దాతల సహకారంతో నిర్మిస్తున్న పోలేరమ్మ గుడి నిర్మాణం అద్భుతంగా సాగుతుందన్నారు. కృష్ణ దేవరాలయ కాలం 1950లో చీర్ల శింగరయ్యశెట్టి పోలేరమ్మ ఆలయ నిర్మాణానికి అప్పట్లో స్థలం కేటాయించారని, ప్రస్తుతం ఆలయం దెబ్బతినడంతో పునర్నిర్మిస్తున్నారని తెలిపారు. గ్రామాన్ని దత్తత తీసుకున్న తన సతీమణి మాదాసు నళినమ్మ ఆలయ నిర్మాణానికి రూ.లక్ష విరాళంగా ఇచ్చిందని చెప్పారు. ఆయన వెంట నాయకులు పోతల సుబ్బరాయుడు తదితరులు ఉన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన



కళాజాతలో పాట పాడుతున్న కళాకారుడు

సైదాపురం: మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయంలో కేంద్ర సహకార బ్యాంకు వారి ఆధ్వర్యంలో నాబార్డు సౌజన్యంతో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. కళాకారుల ఆధ్వర్యంలో కళాజాత నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గూడూరు డివిజనల్ బ్యాంకు మేనేజర్ సత్యవతి, పీఏసీఎస్ అధ్యక్షుడు శివకుమార్, సీఈఓ శ్రీనివాసులు, నేతలు రామ్‌గోపాల్‌రెడ్డి, అబ్బిరాజు, ఉపసర్పంచ్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

పట్టాలు ఇవ్వండి

చిల్లకూరు: ప్రభుత్వం పంపిణీ చేసిన భూముల్లో ఎన్నోళ్లుగా సాగు చేసుకుంటున్నా ఇప్పటివరకు పట్టాలు ఇవ్వలేదని, తమకు పట్టాలు ఇవ్వాలని తొణుకుమాల, ఉడతావారిపాళ్లపల్లె గ్రామాల ప్రజలు తహసీల్దార్ శ్రీనివాసులకు విన్నవించారు. స్పందన కార్యక్రమంలో భాగంగా సోమవారం తహసీల్దార్‌ను కలసిన పేదలు మాట్లాడుతూ కలవకొండ రెవెన్యూ పరిధిలోని సుమారు 50 ఎకరాల వరకు గతంలో ప్రభుత్వం భూ పంపిణీ కింద అందించిందన్నారు. అయితే ఈ భూములకు పట్టాలు మంజూరు చేసే విషయంలో పక్క గ్రామానికి చెందిన వారి మధ్య ఏర్పడిన వివాదాలు కారాణంగా తమకు పట్టాలు మంజూరు చేయకుండా పోవడంతో విద్యుత్ సౌకర్యం పొందలేక రుణాలు మంజూరు కాక ఇబ్బంది పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.

బంగారు ఆభరణాల అపహరణ

సైదాపురం: ఇంట్లో బీరువాలో దాచి ఉంచిన పది సవర్ల బంగారు ఆభరణాలను గుర్తుతెలియని దుండగులు అపహరించుకెళ్లినట్టు మండలంలోని తురిమెర్ల గ్రామానికి చెందిన తలమల జయమ్మ సోమవారం స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితురాలి కథనం.. మండలంలోని తురిమెర్ల గ్రామానికి చెందిన తలమాల వెంకయ్య గూడూరు ఆర్టీసీ గ్యారేజీలో మెకానిక్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. ఈనెల 7వ తేదీన తన కుమార్తె శిరిష రావడంతో ఆమెకు సంబంధించిన పది సవర్ల బంగారు ఆభరణాలతో పాటు పదివేల రూపాయల నగదును తల్లి జయమ్మకు ఇచ్చి బీరువాలో భద్రపరచమని చెప్పింది. గత శ్రావణ శుక్రవారాన్ని పురష్కరించుకుని బీరువాలో ఉన్న బంగారు నగలను తీసి ధరించేందుకు చూడగా ఆభరణాలతో పాటు నగదు కనిపించలేదు. బాధితురాలి ఫిర్యాదు మేరకు సోమవారం పోలీసులు విచారణ చేపడుతున్నట్టు ఎస్‌ఐ చల్లావాసు తెలిపారు.

తపాలా ఉద్యోగుల ధర్నా



ధర్నా చేస్తున్న ఉద్యోగులు, పెన్షనర్లు

గూడూరురూరల్: ఎన్‌పీఎస్ రద్దు చేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పాతపెన్షన్‌ను అమలు చేయాలని కోరుతూ సోమవారం గూడూరులోని ప్రధాన తపాలా కార్యాలయం వద్ద ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. యూనియన్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో నిరసన ర్యాలీ నిర్వహించి, సమ్మెకు వెళ్లేముందు నవంబర్ 21 నుంచి 23వ తేదీ వరకు స్ట్రైక్ బ్యాలెట్ నిర్వహించాలని జేఎఫ్‌ఆర్‌ఓపీఎస్(ఎన్‌జేసీఏ) నిర్ణయించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు కామ్రేడ్ కె.సుధాకర్, పి.వెంకటేశ్వర్లు, ఎన్‌ఎఫ్‌పీఈ ప్రెసిడెంట్ ఆర్.గోవిందనాయక్, కార్యదర్శి సి.సుధాకర్‌రాజు, ఎస్‌కే ఫిరోజ్, సురేష్, రత్నకుమారి, రెహ్మాన్; నాగరాజు, మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటాలి



నాభూమి -నాదేశం శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీడీఓ రజనీకాంత్

ఓజిలి: వాతావరణం పరిరక్షణ, కాలుష్యనివారణకు విరివిగా ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలని ఎంపీడీఓ రజనీకాంత్ అన్నారు. మండలంలోని నెమళ్లపూడిలో నాభూమి-నాదేశం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాభూమి-నాదేశం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఉపాధిహామీ కూలీలతో పంచ్‌ప్రాణ్ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కూలీలతో 75 మొక్కలను నాటించారు. ఆయన మాట్లాడుతూ చెట్లను నరికివేయడంతో వాతావరణ కాలుష్యం పెరిగిపోయి వర్షాలు సకాలంలో కురవడంలేదన్నారు. వాహనాలు అధిక సంఖ్యలో ప్రయాణించి వాతావరణ కాలుష్యం ఎక్కువ అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ ఉషారాణి, టీఏ మహేష్‌కుమార్, ఏఫ్ఏ ఉదయకుమారి, సర్పంచ్ ఖాదర్‌బాషా, నాయకులు యల్లయ్య తదితరులు పాల్గొన్నారు.


ఆలయ పునర్నిర్మాణానికి భూమిపూజ



పూర్ణాహుతి పూజలు చేస్తున్న వేదపండితులు

ఓజిలి: మండలంలోని భట్లకనుపూరులో పార్వతీదేవి సమేత, పరమేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణానికి గ్రామస్తులు భూమిపూజ చేశారు. సుమారు 400 ఏళ్ల నాటి శివాలయం శిథిలావస్థకు చేరడంతో టీటీడీ శ్రీవాణి ట్రస్టు సహకారంతో రూ.10 లక్షలు, భక్తుల సహాయ సహకారాలతో నూతన ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఓజిలి ఎంపీపీ అరుణారెడ్డి, వైస్ ఎంపీపీ ప్రసాద్‌నాయుడు, సర్పంచ్ పీ వసంతమ్మ, ఆలయ నిర్మాణ ట్రస్టు చైర్మన్ ఎల్ మల్లికార్జున, జయరామిరెడ్డి, సుబ్బనాయుడు, వెంకటేశ్వర్లునాయుడు, సీవీ, ప్రతాప్, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వైపే జనం



వార్డు సభ్యులను సన్మానిస్తున్న నేతలు

రాపూరు: ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందడం, గ్రామాల్లో అభివృద్ధి పనులు జరుగుతుండడంతో జనమంతా వైఎస్సార్ సీపీకి జైకొడుతున్నారని వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఎన్ రవీంద్రారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ డీ నారాయణరెడ్డి అన్నారు. రాపూరు మండలంలో జరిగిన వార్డు ఉప ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ మద్దతుదారులు విజయం సాధించడంతో సోమవారం ఎంపీపీ కార్యాలయంలో వారిని ఘనంగా సన్మానించారు. వైస్ ఎంపీపీ పెంచలరెడ్డి, నేతలు ఉమా మహేశ్వర్‌రెడ్డి, అనిల్‌రెడ్డి, రమణారెడ్డి, పిచ్చి రెడ్డి, రత్నాకర్‌రెడ్డి, వరబాబు, సుబ్బారెడ్డి, మురళీమోన్ రెడ్డి, రమణయ్య, వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

వార్డు సభ్యులకు సన్మానం



ఏకగ్రీవమైన సభ్యులను సన్మానిస్తున్న నేతలు

సైదాపురం: మండలంలో జరిగిన వార్డు ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ మరోసారి ప్రభంజనం సృష్టించిందని ఆ పార్టీ మండల కన్వీనర్ ఎం రవికుమార్‌యాదవ్ అన్నారు. సైదాపురంలో సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికైన వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు. ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ మద్దతుతో ఎన్నికైన సభ్యులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ జీ శ్రీనివాసులురాజు, పీఏసీఎస్ అధ్యక్షుడు జీ శివకుమార్, నేతలు వీ ప్రభాకర్‌రెడ్డి, ఎన్ రామ్‌గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పరిహారం ఇవ్వాలి

చిల్లకూరు: సాగరమాల రహదారికి భూసేకరణలో భూములు కోల్పోయిన పేదలకు పరిహారం చెల్లించాలని వరగలి, మోమిడి గ్రామాలకు చెందిన పేదలు సోమవారం రెవెన్యూ కార్యాలయం ఎదుట తమ గోడు వెళ్లబోసుకున్నారు. స్పందన కార్యక్రమంలో భాగంగా వరగలి, మోమిడికి చెందిన సుమారు 50 మంది పేదలు తహసీల్దార్ శ్రీనివాసులను కలసి వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ వరగలి సమీపంలోని కుర్రు అనే ప్రాంతంలో పేదలు సాగు చేసుకుంటున్న సీలింగ్ భూములకు పరిహారం ఇవ్వకనే పనులు మొదలు పెట్టారన్నారు. ఈ భూమికి బదులుగా అదే ప్రాంతంలో భూమి చూపించాలని లేని పక్షంలో పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

నేటి నుంచి ఆధార్ క్యాంపులు

దొరవారిసత్రం: మండలంలోని సచివాలయాల్లో మంగళవారం నుంచి 25వ తేదీ వరకు ప్రత్యేక ఆధార్ క్యాంపు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సింగయ్య సోమవారం తెలిపారు. 22న పూలతోట సచివాలయం, 23న కొత్తపల్లె, 24న నెలబల్లి, 25న వేణుంబాకం సచివాలయాల్లో ప్రత్యేక ఆధార్ క్యాంపులు జరుగుతాయన్నారు. ఈ సేవలు అవసరం ఉన్న ప్రతి ఒక్కరూ వినియోగించుకునేలా వలంటీర్లు చూడాలన్నారు.

పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ

వాకాడు: మండల కేంద్రంలో సోమవారం రైతులకు పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏఓ దీప మాట్లాడుతూ మండలంలోని 12 ఆర్బీకేలకు సంబంధించి తొలి విడతగా 150 క్వింటాళ్ల పచ్చిరొట్ట విత్తనాలను ప్రభుత్వం సరఫరా చేసిందన్నారు. బయట మార్కెట్లో కిలో జీలుగలు ధర రూ.79 ఉండగా వాటిని రైతులకు ప్రభుత్వం 50 శాతం సబ్సిడీతో రూ.39.50కి అందజేస్తుందన్నారు.

బడిబయట పిల్లలను గుర్తించాలి



వెంకటగిరిరూరల్: బడిబయట ఉన్న బడిఈడు పిల్లలను గుర్తించి పాఠశాలలో చేర్పించే దిశగా చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ విజయలక్ష్మి తెలిపారు. పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ వెంకటగిరి మండలంలో ఇప్పటివరకు 546 మంది బడిబయట పిల్లలను గుర్తించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు వెంకటేశ్వర్లు, బాబయ్య తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి కనిపించదా?



సచివాలయ భవన ప్రారంభంలో ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

తడ: దోపిడీదారులు, పచ్చకామెర్ల రోగుల కళ్లకు రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కనిపించదా? అని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ప్రశ్నించారు. రూ.40 లక్షల వ్యయంతో సుందరంగా నిర్మించిన కారూరు సచివాలయ భవనాన్ని కిలివేటి సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి గ్రామస్తులు, నాయకులు ఘన స్వాగతం పలికారు. భవన ప్రారంభోత్సవ అనంతరం ఎమ్మె ల్యే మాట్లాడుతూ పేదల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో చేస్తూ అందరి మన్ననలు పొందుతున్నారన్నారు. రూ.కోట్లు వెచ్చించి సచివాలయాలు, ఆర్బీకేలు, నాడు-నేడులో పాఠశాలలు, సీసీ రోడ్లు ఇలా ఎన్నో పనులు చేస్తున్నా కొందరు కళ్లుండీ చూడలేని ప్రబుద్ధులు విమర్శించడమే లక్ష్యంగా ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. అనంతరం కాదలూరులో నిర్మిస్తున్న సచివాలయ, ఆర్బీకే భవనాలను పరిశీలించారు. సర్పంచ్ నిత్య, ఎంపీపీలు కే రఘురెడ్డి, ఏ అనిల్‌రెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ ఆర్‌కే సుందర్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ ఎంవీ కృష్ణారెడ్డి, నాయకులు జీ రత్నం, ఆర్ముగం, కోదండం, జెట్టి వేణుయాదవ్, శేఖర్ బాబు, పరమశివంరెడ్డి, వాసుమొదలి పాల్గొన్నారు.

టీడీపీ నేతల తీరు హాస్యాస్పదం

నాయుడుపేటటౌన్: టీడీపీ నేతలకు వెంకటగిరిలో సమావేశం పెట్టే ధైర్యం లేకనే నాయుడుపేటలో సమావేశం ఏర్పాటు చేసి, మాట్లాడడం హాస్యాస్పదమని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. నాయుడుపేటలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వెంకటగిరి మాజీ ఎమ్మెల్యేకు ఏదో అన్యాయం జరిగిందంటూ టీడీపీ నాయకులు నాయుడుపేటలో సమావేశం పెట్టి సీఎం జగన్‌మోహన్‌రెడ్డితోపాటు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. వెంకటగిరిలో టీడీపీ నేతలకు అన్యా యం జరిగిందని వెంకటగిరిలో కానీ, జిల్లా కేంద్రమైన తిరుపతిలోగానీ సమావేశం పెట్టుకుని మాట్లాడితే దానికి అర్థం ఉంటుందని, అలా కాకుండా టీడీపీ నేతలు వ్యవహరించడం ఏమిటని ఎమ్మెల్యే విమర్శించారు.

రూ.3 లక్షల వితరణ

చిల్లకూరు(చిట్టమూరు): మల్లాంలోని సుబ్రమణ్యేశ్వరస్వామి ఆలయ పుష్కరిణి నిర్మాణానికి అదే గ్రామానికి చెందిన వీ చంద్రారెడ్డి రూ.3 లక్షల విరాళం ఇచ్చారు. ఇందుకు సంబంధించిన చెక్కును ఆయన ఆలయ ట్రస్టు చైర్మన్‌కు అందజేశారు. మండలంలోని మల్లాం లోని సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో దాత మాట్లాడుతూ తన కుమారుడు వేటూరి శ్రీహరిరెడ్డి జ్ఞాపకార్థం రూ 3 లక్షలను అందిస్తున్నట్లు తెలిపారు. ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ సీ సాయికుమార్‌రెడ్డి డీ శేషురెడ్డి పాల్గొన్నారు.

బావిలో పడి యువకుడి మృతి

సైదాపురం: బహిర్భూమికి వెళ్లి ప్రమాదశాత్తు కాలు జారి బావిలో పడిన ఓ యువకుడు మృతి చెందిన ఘటన సైదాపురంలో సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికుల కథనం మేరకు.. సైదాపురం బెస్తపాళెం గ్రామానికి చెందిన మద్దాలి కృష్ణమ్మ రెండో కుమారుడు నాగార్జున(32) సమీపంలో ఉన్న దాబాలో పనిచేసుకుంటూ జీవనం సాగించేవాడు. ఈ క్రమంలో సోమవారం మధ్యాహ్నం దాబా నుంచి బహిర్భూమికి వెళ్లి తిరిగి రాకపోవడంతో డాబా యాజమాని శ్రీకాంత్ అనుమానం వచ్చి ఆప్రాంతంలో గాలించారు. ఆ సమీపంలో పాడుబడిన బావి వద్ద చూసే సరికి నాగార్జున చెప్పులు ఉండడంతో అనుమానం వచ్చింది. బావిలో పడి ఉంటాడని అనుమానించి, కుటుంబ సభ్యులు, పోలీసులకు సమాచారం చేరవేశారు. హెచ్‌సీ గణేష్ ఆప్రాంతానికి చేరుకుని ఈతగాళ్ల సాయంతో బావిలో గాలింపు చర్యలు చేపట్టారు. దీంతో నాగార్జున ఆచూకీ లభించింది. నాగార్జున మృతదేహాన్ని బావిలోంచి బయటకు తీశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

టీడీపీ నేతల తీరు మారకపోతే గుణపాఠం



మాట్లాడుతున్న మండల కన్వీనర్ సుబ్రహ్మణ్యంరెడ్డి

నాయుడుపేటటౌన్: సీఎం జగన్‌మోహన్‌రెడ్డితోపాటు రాష్ట్ర మంత్రులను విమర్శించడమే పనిగా పెట్టుకున్న టీడీపీ నేతల తీరు మారకపోతే ప్రజలే గుణపాఠం చెబుతారని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ టీ సుబ్రహ్మణ్యం రెడ్డి హితవు పలికారు. నాయుడుపేటలోని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య క్యాంపు కార్యాలయం వద్ద సోమవారం ఆయన పార్టీ నాయకులతో కలసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. చంద్రబాబు దత్తపుత్రుడు పవన్ కళ్యాణ్, లోకేష్ చేస్తున్న అర్థం పర్థం లేని యాత్రలు చూసి ప్రజలు నవ్విపోతు న్నారన్నారు. లోకేష్ చేస్తున్న పాదయాత్ర అయితే పగటి పూట శిబిరాల్లో నిద్రపోతు రాత్రి సమయాల్లో ప్రజలు ఇళ్లల్లో నిద్రపోయిన తరువాత వాకింగ్ చేసుకుంటూ వెళుతున్నాడని ఎద్దేవా చేశారు. పవన్ కళ్యాణ్ అయితే తనను గెలిపించండి అని ప్రజలు అడగడం మరచిపోయి కేవలం సీఎం జగన్‌మోహన్‌రెడ్డిపై అసత్య ఆరోపణలు చేస్తు విమర్శించడమే పనిగా పెట్టుకున్నారన్నారు. నాయకుల వీ సుధాకర్‌రెడ్డి, డీ విజయులురెడ్డి, ఏ గోపాలయ్య, సీ కరుణాకర్ రెడ్డి, రమణయ్య, ఏ శ్రీనివాసులు,పీ రఘు, ఎస్ ప్రసాద్ రెడ్డి, హరిరెడ్డి, బీ సుధాకర్, చిట్టిబాబు, దయానందం పాల్గొన్నారు.